క్లుప్తంగా

నేడు అర్ధగిరి క్షేత్రంలో గురుపౌర్ణమి

తవణంపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ పైమాఘం సురేంద్రరెడ్డి, ఆలయ ఈఓ వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. ఉదయం స్వామికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజలు, నైవేద్యం, సుదర్శనహోమం, రాత్రి ప్రాకారోత్సవం ఉంటాయని చెప్పారు. భక్తులకు ఉచిత ప్రసాదాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారులచే హరికథలు, భజనలు, వీధి నాటకం ప్రదర్శన చేస్తారని తెలిపారు. భక్తులు విశేషంగా పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

అంగరంగ వైభవంగా పుష్పపల్లకి

చిత్తూరు రూరల్: పంగుణి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నగరంలోని శ్రీ అగస్తీశ్వర స్వామి ఆలయంలో బుధవారం పుష్పపల్లకి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాత్రి 7 గంటల సమయంలో పల్లకిని ప్రారంభించి, నగర వీధుల్లో డప్పు వాయిద్యాల నడుమ ఊరేగించారు. ఇందులో భాగంగా స్వామి వారు భక్తులచే పూజలందుకున్నారు. తొలుత స్వామి వారికి రుద్రాభిషేక పూజలు జరిగాయి. అనంతరం చైర్మన్ శివప్రసాద్, అర్చకులు శివకుమార్ ఉభయదారులను సన్మానించారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

చిత్తూరు రూరల్: నగరంలోని కట్టమంచి విశ్వసాయిబాబా ఆలయంలో బుధవారం సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న ట్రస్టు చైర్ పర్సన్ సీకె లావణ్య పసుపు, కుంకుమ, స్వామి ప్రసాదం భక్తులకు అందజేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో గోపూజ చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి


అరుణ్‌మణి

బంగారుపాళెం: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడిగా మండలంలోని తగ్గువారిపల్లెకు చెందిన ఉపాధ్యాయుడు అరుణ్‌మణి నియమితులయ్యారు. గుంటూరులో బుధవారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఉపాధ్యక్షుడిగా అరుణ్‌మణిను ఎన్నుకున్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిత్తూరు కార్పొరేషన్: నగరంలో ఆదివారం రాములవారి రథోత్సవం సందర్భంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సంతపేట, గాంధీరోడ్డు, తేనెబండ, హైరోడ్డు, చర్చివీధి ప్రాంతాల్లో దాదాపు 4 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రథం ఎత్తు ఎక్కువగా ఉండడంతో రథం తిరిగే ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు తొలగించారు. ఉత్సవం అయ్యాక సిబ్బంది సంరక్షణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో అయ్యప్పస్వామి

యాదమరి: మండల కేంద్రంలో వెలసిన శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారి జన్మదిన వేడుకలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అలంకరణలు నిర్వహించి పూజలు చేసి భక్తులకు దర్శనం ఇచ్చారు.

వైభవంగా పౌర్ణమి పూజలు


పురవీధుల్లో ఊరేగుతున్న స్వామి అమ్మవార్లు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం వైభవంగా పౌర్ణమి పూజలు నిర్వహించారు. ఆలయ అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులు పలు రకాల అభిషేక పూజలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం స్వామి అమ్మవార్లను పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



యాదమరిలో చిరుధాన్యాల వంటకాలను రుచి చూస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, ఐరాల: ఆసరా చెక్కును మహిళలకు అందిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

- పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు
- మూడు మండలాల్లో వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

యాదమరి: మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో బుధవారం ఆయనవైఎస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. యాదమరిలోని శివపార్వతి కల్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి హాజరయ్యారు. వారికి అక్క చెల్లెమ్మలు పూలతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండలంలో వైఎస్సార్ ఆసరా ద్వారా 984 గ్రూపులకు గాను రూ.9.87 కోట్లు చెల్లించినట్లు వివరించారు. డ్వాక్రా మహిళలు చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాల స్టాల్స్‌ను వారు పరిశీలించి రుచి చూశారు. కార్యక్రమంలో ఎంపీపీ సురేష్‌బాబు, తహసీల్దార్ చిట్టిబాబు, ఎంపీడీఓ శివరాజ్, వెలుగు ఏపీఎం కల్పలతారెడ్డి, నాయకులు మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఐరాల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బుధవారం వైఎస్సార్ మూడవ విడత ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఎమ్మెల్యే మహిళలతో కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలో 1,116 స్వయం సంఘాల్లోని 13,403 మంది సభ్యులకు రూ.11.72 కోట్ల ఆసరా మెగా చెక్కును సభ్యులకు అందజేశారు. స్త్రీ నిధి, ఉన్నతి రుణాలను 321 సంఘాల్లోని 1,228 మంది మహిళ సభ్యులకు రూ.6.95 కోట్ల చెక్కును అందజేశారు. కార్యాలయ ఆవరణలో పూల అలంకరణ, మిల్లెట్ ఫుడ్స్ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఎంపీపీ మోహన్, సర్పంచులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


యాదమరి: ఆకట్టుకుంటున్న ఆసరా రంగవల్లిక

సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం

తవణంపల్లె: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మూడవ విడత వైఎస్సార్ ఆసరా చెక్కు పంపిణీకి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు విచ్చేశారు. బాబూ జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలో వైఎస్సార్ ఆసరా పథకం కింద 1,298 సంఘాల్లోని 11,529 సభ్యులకు రూ.13,42,35,044 మంజూరైనట్లు ఎమ్మెల్యే వివరించారు. అదే విధంగా ఉన్నతి పథకం ద్వారా 250 ఎస్సీ, ఎస్టీల స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.1.21 కోట్ల వడ్డీలేని రుణాలు అందించారు. అనంతరం సీఎం జగన్‌మోహన్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. తర్వాత డ్వాక్రా మహిళలు ఏర్పాట్లు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గీతారెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు భారతి జ్యోతి, ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి, ఏపీఎం రవి, మండల వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సిద్ధంపల్లె హరిరెడ్డి, పార్టీ నాయకులు కిషోర్ రెడ్డి, రమణారెడ్డి, పరమేశ్వర రెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, రవి రెడ్డి, శివాజిరెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, శివాజిరెడ్డి, మధుకుమార్, డేవిడ్, రంజిత్ రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, శరత్ రెడ్డి,స్వయం సహాక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు కార్పొరేషన్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. నగరంలోని కన్నయ్యనాయుడుకాలనీలో బుధవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత ధర్మరాజులగుడివీధిలో పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డివిజన్‌లో ప్రతి గడపకు సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో బ్రిడ్జిపై నీరు చేరి రాకపోకకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు విన్నవించారు. రోడ్డుపై ఉన్న ఇనుప స్తంభాన్ని తొలగించి, సిమెంటు స్తంభాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మందుబాబు ఆగడాలు పెరిగాయని, పట్రోలింగ్‌ను పెంచాలని కాలనీవాసులు కోరారు. చెత్తచెదారాలు ఎక్కువ ఉండటంతో దోమల బాధ ఎక్కువగా ఉందని శానిటేషన్ తరచూ చేయడం లేదని ఫిర్యాదు చేశారు. ఆ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మస్తానీ, నాయకులు ప్రేమ్, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యులు అను, చందు, ఎంఎసీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, కార్పొరేటర్ చల్లాముత్తు, పూర్ణ, నాయకులు షరీఫ్, రమణ, శేఖర్, శశిదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవం.. రాములవారి రథోత్సవం


పురవీధుల్లో ఊరేగుతున్న స్వామివారి రథం

- 30 ఏళ్ల తరువాత స్వామివారి రథం ఊరేగింపు
- తరలి వచ్చిన భక్తులు

చిత్తూరు రూరల్: నగరంలో శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారి రథోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. దాదాపు 30 సంవత్సరాల తరువాత స్వామివారికి నూతనంగా రథం తయారు చేసి ఉదయం ఆలయ అర్చక వేదపండితులు శాస్త్రోక్తంగా సంప్రోక్షణ చేసి పూజలు చేశారు. అనంతరం రథం ముందు అశ్వములు, రథానికి ద్వారపాలకులు, అసుర విగ్రహాలను కొలువు తీర్చారు. రథాన్ని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సీతారామ లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపుగా తీసుకొచ్చి రథంలో కొలువుదీర్చారు. పుర వీధులలో రథం తిరుగుతుండగా దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. వీధులన్నీ శ్రీరామ నామస్మరణతో మార్మోగాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ సకల వెంకటేష్ గుప్తా తగు చర్యలు తీసుకున్నారు. అంతకు ముందు ఆలయంలో మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి భక్తులు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వేణుగోపాల్, సభ్యులు రాజా, మాధవి, సతీష్, వైఎస్సార్‌సీపీ నాయకులు భూపేష్ గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.


రథంలో కొలువుతీరిన దేవతామూర్తులు

7 నుంచి ‘జగనన్నే మా భవిష్యత్’


పోస్టర్‌లు విడుదల చేస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

పూతలపట్టు(యాదమరి): నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఈ నెల 7 నుంచి నిర్వహించనున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తెలిపారు. చిత్తూరులోని పూతలపట్టు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని పార్టీ కన్వీనర్లకు, సచివాలయ కన్వీనర్లు, నాయకులకు బుధవారం సాయంత్రం సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ నుంచి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు వివరించారు. దీని ముఖ్య ఉద్దేశం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలోని ప్రజలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాయని వివరించారు. ఈ పథకాలు జగనన్న అందిస్తున్నారని ప్రతి మండల, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి ఇంటి వద్ద ప్రశాంతంగా కూర్చుని వారితో మాట్లాడి వివరించాలని కోరారు. దీనికి సంబంధించి వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు రామచంద్రారెడ్డి, రాజారత్నం రెడ్డి, మాదిరెడ్డి పల్లె మనోహర్ రెడ్డి, శిరిష్ రెడ్డి, సిద్దంపల్లె హరిరెడ్డి, సోమశేఖర్, మధుకుమార్, పుణ్యసముద్రం రవి, పట్నం ప్రతాప్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, కబీర్ బాషా పాల్గొన్నారు.


వలంటీర్లకు పోస్టర్లను అందజేస్తున్న మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్ రెడ్డి

సచివాలయాల సందర్శన

పూతలపట్టు: మండలంలోని చిటిపిరాళ్ల, పి.కొత్తకోట, పూతలపట్టు, పోటుకనుమ సచివాలయాలను బుధవారం మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్ రెడ్డి సందర్శించారు. ఆయా సచివాలయాలకు సంబంధించిన వలంటీర్లు, గృహసారథులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు, వైస్ ఎంపీపీ ద్వారకనాథ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు దొరస్వామిరెడ్డి, ఎంపీటీసీ దేవిక, సర్పంచ్‌లు ఎంఎస్ మణి, పద్మజా రాణి, ప్రవీణ్, మాసిలామణి, కో-ఆప్షన్ మెంబర్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధునికి రూ.2 లక్షల విరాళం


దాత కుటుంబ సభ్యులకు స్వామివారి చిత్రపటాలు అందిస్తున్న ఆలయ అధికారులు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నిత్య అన్నదానానికి రూ.2లక్షల విరాళాలను భక్తులు ఆలయ అధికారులకు అందించారు. విశాఖపట్నంకు చెందిన నరేంద్రనాథ్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి బుధవారం స్వామివారి నిత్య అన్నదానానికి రూ.2లక్షలు విరాళంగా సూపరింటెండెంట్ కోదండపాణికి అందించారు. వారికి ఆలయ అధికారులు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్‌నాయుడు జయంతి వేడుకలు


నివాళులర్పిస్తున్న గల్లా దంపతులు

తవణంపల్లె: మాజీ ఎంపీ రాజగోపాల్‌నాయుడు జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఆయనకు ఘన నివాళి అర్పించారు. మండలంలోని దిగువమాఘం రాజన్న పార్కులో మాజీ ఎంపీ గల్లా అరుణకుమారి, అమరరాజ బ్యాటరీస్ అధినేత గల్లా రామచంద్రనాయుడు మాజీ ఎంపీ రాజగోపాల్‌నాయుడు కాంస్య విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

వన్యప్రాణులను సంరక్షిస్తాం

సాక్షి ఎఫెక్ట్..

గుడిపాల: ‘వన్యప్రాణులకు మూగవేదన’ అనే వార్త బుధవారం ‘సాక్షి’ దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించిన జిల్లా ఫారెస్ట్ అధికారి చైతన్య కుమార్‌రెడ్డి మండలంలో పర్యటించారు. ఇందులో భాగంగా చిత్తపార, ముత్తువాళ్లూరు అడవిలో ఆయన పర్యటించారు. వన్యప్రాణులకు నీటి వసతిని ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అటవీ ప్రాంతాల్లో ఫెన్సింగ్‌ను ఏర్పాటుచేసి కుక్కలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.


నీటి వసతిపై ఆరా తీస్తున్న ఫారెస్ట్ అధికారి చైతన్యకుమార్‌రెడ్డి

రాష్ట్ర అభివృద్ధి పట్టదా?

చిత్తూరు కార్పొరేషన్: రాష్ట్ర అభివృద్ధి ఈ ప్రభుత్వానికి పట్టడం లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్ ఆరోపించారు. స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ కార్పొరేట్ సంస్థలకు కాంట్రాక్ట్‌లు ఇవ్వడమే పనిగా పెట్టుకున్నదన్నారు. విమర్శలు చేస్తే వారిపై కక్షసాధింపులకు దిగుతోందని చెప్పారు. ఏప్రిల్ 11న నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చెప్పారు. అదే విధంగా ఏప్రిల్ 14 నుంచి 30 వరకు దేశవ్యాప్తంగా మోదీ హటావో, దేశ్ బచావో కార్యక్రమం చేపడతామన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు నాయకులు నాగరాజన్, జనార్దన్, గోపినాథ్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులపై ప్రేమ చూపాలి

చిత్తూరు కార్పొరేషన్: దివ్యాంగుల పిల్లలపై ప్రేమ చూపాలని తిరుపతి రాస్ స్పెషల్ బీఈడీ విద్యార్థులు తెలిపారు. స్థానిక షర్మన్ బాలికల పాఠశాలలో బుధవారం వారు దివ్యాంగుల పిల్లల హక్కులు తదితర అంశాలపై విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖర్, ప్రధానోపాధ్యాయురాలు గీతాంజలి సమక్షంలో అవగాహన కల్పించారు. దివ్యాంగులను చులకనగా చూడరాదని చెప్పారు. అలాంటి పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారికున్న చట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బీఈడీ విద్యార్థులు బిందు, ఇందిర, బంగరుపాప, వాగ్దేవి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

నిత్యాన్నదానానికి విరాళం


విరాళం అందజేస్తున్న రమణమ్మ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి బుధవారం కేరళకు చెందిన మాధవ్ హరీష్ రూ.10వేలు, హైదరాబాద్‌కు చెందిన రమణమ్మ రూ.25వేలు విరాళంగా అందజేశారు. ఈ సొమ్మును ఆలయ సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ స్వీకరించారు.

రైతు భరోసాకు నమోదు చేసుకోండి

సోమల: రైతు భరోసా పథకానికి 2023–24కి అర్హులైన కొత్త రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఏఓ సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో కోరారు. పట్టాదారు పాసుపుస్తకం, 1బీ జిరాక్స్, ఆధార్‌కార్డు, రైతు ఫొటో, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను తీసుకుని సమీపంలోని రైతు భరోసా కేంద్రం, లేదా గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని సూచించారు. గత సంవత్సరం లబ్ధి పొందిన రైతులకు కొత్తగా రిజిస్ట్రేషన్ అవసరం లేదని స్పష్టం చేశారు. దీనిపై వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

దారి సమస్యకు పరిష్కారం

పూతలపట్టు: మండల అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి దారి సమస్యకు బుధవారం మార్గం చూపారు. మండలంలోని ఎం.బండపల్లెకు చెందిన 20 కుటుంబాలు చెరువు ముందర నివాసాలు ఏర్పరుచుకున్నాయి. అయితే వారికి సరైనదారి లేకపోవడంతో స్పందన కార్యక్రమంలో అర్జీలు ఇచ్చారు. దీంతో తహసీల్దార్ విజయభాస్కర్, ఎస్‌ఐ హరిప్రసాద్, మండల సర్వేయరు సహాయంతో స్థలం కొలిచి బండిబాటను రెండు కిలోమీటర్ల వరకు ఏర్పాటుచేసి, దారి సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ త్యాగరాజ్, కుమార్, ఎంపీటీసీ యతీష్ గ్రామస్థులు పాల్గొన్నారు.


దారి సమస్యపై చర్చిస్తున్న అధికారులు

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

బంగారుపాళెం: భారతావనికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ ఆదర్శమూర్తి అని ఎంపీపీ అమరావతి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ రామచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి జెడ్పీటీసీ సోమశేఖర్, కో-ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ అహ్మద్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, సర్పంచ్ వాణీప్రియ, పసల గ్లోబల్ ఫౌండేషన్ నిర్వాహకుడు భరత్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, మాజీ ఏఎంసీ సభ్యులు పాలాక్షిరెడ్డి, ఎంపీడీవో కార్యాలయ ఏఓ శ్రీధర్, ఇన్‌చార్జి ఈఓపీఆర్‌డీ దుర్గాప్రసాద్‌తోపాటు మురళి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

తగ్గువారిపల్లెలో...

మండలంలోని తగ్గువారిపల్లెలో విశ్రాంత ఎంఈఓ చంద్రన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఘనంగా జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి అర్పించారు. ఎంఈవో నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ అంటరానితనాన్ని రూపుమాపేందుకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. స్థానిక ఎంపీటీసీ హేమచంద్ర, దళిత నాయకులు పాల్గొన్నారు.


పూతలపట్టు: జగ్జీవన్‌రామ్‌కు నివాళి అర్పిస్తున్న దళిత నాయకులు

పూతలపట్టు: స్థానిక అంబేడ్కర్ భవనంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జీవరత్నం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతాపురం రాజేంద్రయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు

గుడిపాల: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జగ్జీవన్‌రామ్‌కు ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య, సర్పంచ్ రజినీకాంత్, నాయకులు సామువేలు, మురళి, అశోక్, సురేంద్రబాబు, వెంకటేష్, రాజష్, గుణశేఖర్ పాల్గొన్నారు.

అణగారిన వర్గాల గొంతుక

చిత్తూరు కార్పొరేషన్: చిత్తూరు ఆర్డీఓ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఆర్డీఓ రేణుక పూజలు చేసి నివాళి అర్పించారు. నగరంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వీరిలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్‌తోపాటు నాయకులు నాగరాజు, జనార్దన్, గోపినాథ్ తదితరులు ఉన్నారు.




బంగారుపాళెం: జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, చిత్తూరు: ఆర్డీఓ రేణుక నివాళి, గుడిపాల: కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ, జెడ్పీ వైస్‌చైర్మన్